teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 331 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 20 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు

హెచ్చరించిన వాతావరణ శాఖ



06

## పోలీస్ వ్యవస్థలో మహిళా కమాండో స్పెషల్ టీం

రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ప్రత్యేకతతో ఏర్పాటు

నిర్మల్ జిల్లా పోలీసు వ్యవస్థలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): నిర్మల్ జిల్లా పోలీసు వ్యవస్థలో మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకతతో "టీం శివంగి" అనే పేరుతో ఒక మహిళా కమాండో స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే ధ్యేయంతో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఈ టీమ్‌ను మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు

మిగతా 2 లో




## సామాజిక మాధ్యమాలపై సైబర్ పోలీసుల నిఘా

- కంచ గచ్చిబౌలి భూముల ఫేక్ పోస్టల దృశ్యా పోలీసుల నజర్
- పోస్ట్ చేసేటప్పుడు పరిణామాలను ఆలోచించండి
- ఈ మేరకు తెలంగాణ పోలీస్ హెచ్చరికలు



02

తెలంగాణలో సామాజిక మాధ్యమాలపై సైబర్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు. ఇటీవల జరిగిన కొన్ని అంశాల ఆధారంగా సామాజిక మాధ్యమాలపై తీవ్ర స్థాయిలోనే పోలీసులు దృష్టి సారించినట్లు తెలిసింది. కొంత మంది నకిలీ ఖాతాలను క్రియేట్ చేసి లవ్ పేరుతో యువతి, యువకులను ట్రాప్ చేయడం, ఫోటోలు మార్ఫింగ్, అసభ్యకరమైన కంటెంట్, ఫేక్ వీడియోలు, బ్లాక్ మెయిల్ చేయడం వంటి ఘటనలు విపరీతంగా పెరిగాయి.



## సౌతాఫ్రికా నుండి భారత్‌కు రానున్న 8 చిరుతలు

జాతీయ పులుల సంరక్షణ కమిటీ వెల్లడి

చిరుతల ప్రాజెక్టు కోసం రూ.122 కోట్ల ఖర్చు

.. వివరాలు 2లో



## ఆన్ లైన్ పేమెంట్లు చేసేముందు జాగ్రత్త

ఆన్‌లైన్ మోసాలపై ఇండియన్ సైబర్ క్రైమ్ హెచ్చరిక

.. వివరాలు 2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు నక్సలైట్ల వారసులు




02

రాముడి వారసులెవరో, రజకార్ వారసులెవరో ప్రజలకు తెలుసు

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్

మజ్లిస్‌కు ఓటేస్తే రాజకీయ భవిష్యత్తు ఖతమే

కార్పొరేటర్లకు బండి సూచనలు



## కొండాపూర్‌లో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

సర్వే నెంబర్ 79లోని 20 ఎకరాలపై చర్యలు

.. వివరాలు 2లో



## కేయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరవధిక సమ్మె

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ పిలుపుతో సమ్మె బాట

కాంట్రాక్ట్ ఆచార్యులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

హనుమకొండ కేయు, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ

మిగతా 2 లో

## ఇంటర్ ఫలితాలు.. విడుదలకు అంతా సిద్ధం

- పూర్తయిన పరీక్ష పత్రాల మూల్యాంకనం
- మార్కుల కంప్యూటరీకరణ కూడా దాదాపుగా పూర్తి
- ఈ నెల 22న విడుదల చేయనున్న డిప్యూటీ సీఎం
- ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు కీలక అప్‌డేట్



హైదరాబాద్, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. రాష్ట్రంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండియర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు

మిగతా 2 లో



## హరీశ్ రావు చిన్నపిల్లోడిలా కంటతడి

- నాన్న ప్రేమ తెలియదంటూ బోరున ఏడ్చిన ఓ చిన్నారి
- కార్యక్రమానికి హాజరైన వారంతా ఒక్కసారిగా ఎమోషనల్
- విద్యార్థులు భద్రంగా ఉండాలి- భవిష్యత్తులో ఎదగాలి కార్యక్రమంలో ఘటన

హైదరాబాద్, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): రాజకీయాల్లో ఆరితేరిన ఆజానుబాహుడు ఆయన. పార్టీకి కష్టం వస్తే ట్రబుల్ షూటర్‌గా ముందుండి నడిచే తెగువ ఆయనది. ప్రతిపక్ష నాయకులను అసెంబ్లీలో తన వాక్చాతుర్యంతో ముప్పుతిప్పలు

మిగతా 2 లో



## బీసీ గురుకుల పాఠశాలల ప్రవేశాలపై కీలక అప్డేట్

గురుకులాల్లో 6 నుండి 9వ తరగతిలో ప్రవేశాలకు పరీక్ష

రాష్ట్ర వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు

.. వివరాలు 2లో



## రాష్ట్ర అభివృద్ధికి ఎన్ఆర్ఐల సహకారం అవసరం

తెలంగాణకు పరిశ్రమలు రావాలి, పెట్టుబడులు పెరగాలి

జపాన్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అభివృద్ధికి ప్రవాస భారతీయులు తమ వంతు సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. జపాన్ దేశ పర్యటనలో ఉన్న ఆయన టోక్యో నగరంలో జరిగిన జపాన్ తెలుగు సమాఖ్య సమావేశానికి

మిగతా 2 లో

## తుఫానులా మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

రజతోత్సవ సమావేశంపై నేతలు, కార్యకర్తలతో సమావేశం



హైదరాబాద్, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): రాబోయే ఎన్నికల్లో తుఫానులా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్

మిగతా 2 లో

## ఓయూ పరిధిలో ఎంసీఏ ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తులు

.. వివరాలు 2లో

# సామాజిక మాధ్యమాలపై సైబర్ పోలీసుల నిఘా

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సామాజిక మాధ్యమాలపై సైబర్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు. ఇటీవల జరిగిన కొన్ని అంశాల ఆధారంగా సామాజిక మాధ్యమాలపై తీవ్ర స్థాయిలోనే పోలీసులు దృష్టి సారించినట్లు తెలిసింది. కొంత మంది నకిలీ ఖాతాలను క్రియేట్ చేసి లవ్ పేరుతో యువతి, యువకులను ట్రాప్ చేయడం, ఫోటోలు మార్ఫింగ్, అసభ్యకరమైన కంటెంట్, ఫేక్ వీడియోలు, బ్లాక్ మెయిల్ చేయడం వంటి ఘటనలు విపరీతంగా పెరిగాయి. నేటి యువత సైతం సోషల్ మీడియాను తప్పుడు దారిలో ఉపయోగిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు కేంద్ర రాష్ట్రాలకు వ్యతిరేకంగా కొంత మంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని తమకు తెలియకుండానే కొంత మంది యూజర్లు నిజమైన వీడియోలు, ఫోటోలు అని ఫేక్‌వి పోస్ట్ చేస్తున్నారు. ఇటీవల కంచె గచ్చిబౌలి భూముల అంశంపై సోషల్ మీడియాలో ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఏఐ పోస్టులతో తప్పుడు ఆరోపణలు చేయడం తెలంగాణ సైబర్ పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ క్రమంలోనే సోషల్




మీడియాపై తెలంగాణ పోలీసులు నజర్ పెంచారు. ఈ మేరకు ఎక్స్ అధికారిక ఖాతా ద్వారా తెలంగాణ పోలీసులు ఆసక్తికర ట్వీట్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్స్, రీ పోస్టింగ్స్ చేసేముందు జాగ్రత్త. వ్యక్తిత్వ హననం, ఇతరుల్ని కించపరిచేలా పోస్టులు చేస్తే చర్యలు తప్పవు. శ్రుతిమించిన చేష్టలపై నిఘా ఉంటుందని గ్రహించండి. సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేసేటప్పుడు పరిణామాలను ఆలోచించండి అంటూ తెలంగాణ పోలీస్ పేర్కొంది. కాగా, హెచ్ సీయూ వివాదంలో ఏఐ గిబ్లీ ఇమేజ్ ను రీ ట్వీట్ చేసిన నేపథ్యంలో సీనియర్ ఐఏఎస్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సభర్వాల్ కు గచ్చిబౌలి పోలీసులు గత నెలలో నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## కొండాపూర్‌లో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు



హైదరాబాద్, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. హఫీజ్‌పేట్ సర్వే నెంబర్ 79లోని 20 ఎకరాల్లోని కట్టడాలను కూల్చివేస్తున్నారు. టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు చెందిన రూ.2 వేల కోట్ల విలువైన స్థలంలో ప్రస్తుతం కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు వసంత కృష్ణ ప్రసాద్ ఇళ్లు, కార్యాలయం, షెడ్లను నేలమట్టం చేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య జేసీబీల సహాయంతో ఈ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీనికి ముందు మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది. భారీ షెడ్లను జేసీబీల సహాయంతో కూల్చివేసింది. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. అంతేకాదు రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ కట్టడాన్ని హైడ్రా కూల్చివేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కూల్చివేతలు జరుగుతున్నాయి.

## బీసీ గురుకుల పాఠశాలల ప్రవేశాలపై కీలక అప్డేట్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): బీసీ గురుకుల స్కూళ్లలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న 6, 7, 8, 9వ తరగతిలో సీట్లను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణలో మొత్తం 6,832 బ్యాగ్ లాగ్ సీట్లుండగా, 26,884 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తాజాగా కీలక అప్డేట్ వచ్చింది. నేడు బీసీ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9వ తరగతిలో ప్రవేశాలకు పరీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 109 పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్‌ను తీసుకెళ్లాలి. అధికారిక వెబ్‌సైట్ https://mjpabcwreis.cgg.gov.in నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ముఖ్య సమాచారం**

పరీక్ష తేదీ: ఏప్రిల్ 20, 2025
పరీక్ష సమయం: ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు
పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు, మొత్తం 100 మార్కులు
సిలబస్: తెలుగు (15 మార్కులు), గణితం (30 మార్కులు), జనరల్ సైన్స్ (15 మార్కులు), సోషల్ సైన్స్ (15 మార్కులు), ఇంగ్లీష్ (25 మార్కులు).

## ఇంటర్ ఫలితాలు విడుదలకు అంతా సిద్ధం


మొదటి పేజీ తరువాయి

పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల విడుదల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇంటర్ పరీక్ష పత్రాల మూల్యాంకనం పూర్తయింది. రెండోసారి వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు, మార్కుల కంప్యూటరీకరణ దాదాపుగా పూర్తైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇంటర్ ఫలితాలు విడుదల చేసేందుకు అంతా సిద్ధమైంది. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ ఫలితాల తేదీని తెలంగాణ ఇంటర్ బోర్డు తాజాగా అధికారికంగా ప్రకటించింది. నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఈ నెల(ఏప్రిల్) 22వ తేదీ ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పలువురు అధికారులు పాల్గొననున్నారు. పరీక్షలు రాసిన విద్యార్థులు ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ tsbie.cgg.gov.in లేదా results.cgg.gov.in లో చెక్ చేసుకోవచ్చు.

## హరీశ్ రావు "చిన్నపిల్లోడిలా" కంటతడి

మొదటి పేజీ తరువాయి

పెట్టి మూడు చెరువు నీళ్లు తాగించే హరీశ్ రావు చిన్నపిల్లోడిలా కంటతడి పెట్టారు. అవును మీరు విన్నది నిజమే. వివరాల్లోకి వెళితే శనివారం సిద్దిపేటలో విద్యార్థులు భద్రంగా ఉండాలి- భవిష్యత్తులో ఎదగాలి అనే అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిలో కూడా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఓ విద్యార్థిని హరీశ్ రావుతో మాట్లాడుతూ తన తండ్రి చిన్నప్పుడే చనిపోయాడని తనకు నాన్న ప్రేమ ఏంటో తెలియదంటూ బోరున విలపించింది. ఆ మాటలు విన్న హరీశ్ రావు విద్యార్థినిని అక్కున చేర్చుకుని చిన్నపిల్లాడిలా కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం సదరు విద్యార్థినిని వేదికపై తన పక్కనే కూర్చోబెట్టుకుని ఓదార్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారంతా ఆ ఉద్విగ్న క్షణాలు చూసి ఒక్కసారిగా ఎమోషనల్ అయ్యారు.



## కేయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరవధిక సమ్మె

మొదటి పేజీ తరువాయి



ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం కాకతీయ యూనివర్సిటీలో నిరవధిక సమ్మెలోకి కేయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు వెళ్లడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా ఈ సమ్మెను కొనసాగిస్తున్నారు. కేయూ నిరవధిక సమ్మెను ప్రారంభించడానికి కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఏ సదానందం, యు జె సి మాజీ కోఆర్డినేటర్ సీనియర్ ప్రొఫెసర్ ఏం సారంగపాణిలు నేడు ప్రారంభించడం జరిగింది. నిరవధిక సమ్మెను ప్రారంభిస్తూ వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రెగ్యులరైజేషన్ సమస్య మానవతా దృక్పథంతో ప్రభుత్వం పరిశీలించి డిగ్రీ జూనియర్ కళాశాల లెక్చరర్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను ఎలాగైతే గత ప్రభుత్వం పూర్తి చేసిందో అదే మాదిరిగ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను చేయాలని కోరడం జరిగింది. యుజిసి నియమ నిబంధనలలో ఎక్కడ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయకూడదు చెబుత లేవు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యను పరిష్కరించాలని వారు కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవంలో కీలక పాత్ర పోషించిన యూనివర్సిటీలలో ఇటువంటి ఆందోళనకర పరిస్థితులు తలెత్తడం అవాంఛనీయమని తక్షణమే ఇట్టి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. నేడు ఈ దీక్షలో కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకులు డా. శ్రీధర్ కుమార్ లోద్, డా. వీణ,డా. సంగీత్, డా. శశిధర్, డా. కిషన్ దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పీ కరుణాకర్ రావు, డా. సంకినేని వెంకన్న, డా. ప్రవీణ్, డా. మాదాసి కనకయ్య, డా. సాదు రాజేష్, డా. సతీష్, డా. ఫిరోజ్, డా. నిరంజన్, డా. జూల సత్య, డా. చంద్రశేఖర్, డా. రఘు వర్ధన్ రెడ్డి, తూర్పాటి వెంకటేష్, సిద్ధార్థ, డా. శ్రీదేవి, డా. శ్రీలత,డా. కవిత, డా. స్వప్న, డా. వందన, డా. వాణిశ్రీ, డా. బ్లేస్సి ప్రియాంక, డా. సుజాత, డా. సునీత సునీత, డా. గడ్డం కృష్ణ, డా. బ్రహ్మం, డా. తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ పరిధిలో ఎంసీఏ ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంసీఏ కోర్సుల పరీక్ష ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ అఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రో. శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షలతో పాటు దూరవిద్య ఎంసీఏ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు.

ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 23వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 23వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌ను సంప్రదించొచ్చని సూచించారు.

## తుఫానులా మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

మొదటి పేజీ తరువాయి

రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంపై గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసమని ప్రజలకు అర్థం అయిందని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా గులాబీ పార్టీదే అధికారమని తెలిపారు.

తెలంగాణ బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా ఒకరు సహాయ మంత్రి, ఇంకొకరు నిస్సహాయ మంత్రి అంటూ కామెంట్ చేశారు. వారిద్దరితో రాష్ట్రానికి రూపాయి కూడా ఉపయోగం లేదని అన్నారు. గత పదేళ్ల కాలంలో జీహెచ్‌ఎంసీ ఎన్నికలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేసిందని, హైదరాబాద్ ప్రజల ముందు బీజేపీ, కాంగ్రెస్ డ్రామాలు పని చేయవని అన్నారు. హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ నగరంలో విధ్వంసం సృష్టిస్తోందని శని, ఆదివారాల్లో ప్రజలెవరూ కూల్చివేతలపై కోర్టులకు వెళ్లకుండా కూల్చివేతలకు చేపడుతోందని అన్నారు. ఫలితంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుదేలైందని అన్నారు. ఢిల్లీ కి మూటలు మోసేందుకు మూసీ సుందరీకరణ అంటూ ఫైర్ అయ్యారు. హెచ్‌సీయూ భూములపై సర్కార్ కన్నేస్తే విద్యార్థులు ఏకమై పోరాటం చేశారని వారికి బీఆర్ఎస్ కూడా మద్దతు తెలిపిందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ పదేళ్ల పాటు సీఎంగా ఉన్నారని భవిష్యత్తులో కూడా ఆయన సీఎం అని



తెలిపారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్ లో నమోదు చేస్తే సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి ఒక్క మాట కూడా బీజేపీ కి వ్యతిరేకంగా మాట్లాడడం లేదని ఆరోపించారు. చోటే భాయ్ బడే భాయ్‌కి మధ్య ఉన్న స్నేహం ఇక్కడ బట్టబయలైందని అన్నారు. రేపు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ బాయికాట్ చేస్తున్నాయని పార్టీ తరపున కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని అన్నారు. ఒకవేళ విప్‌ను ధిక్కరించి ఎవరైనా ఓటింగ్‌లో పాల్గొంటే వారిపై చర్యలు తీసుకుంటామని కేటీఆర్ అన్నారు.

## రాష్ట్రా అభివృద్ధికి ఎన్ఆర్ఐల సహకారం అవసరం

మొదటి పేజీ తరువాయి



ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జపాన్ తెలుగు సమాఖ్య ప్రతినిధుల, టోక్యోలో స్థిరపడిన తెలుగు వారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ అభివృద్ధి పై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణకు పరిశ్రమలు రావాలి, పెట్టుబడులు పెరగాలి. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని చెప్పారు. అలాగే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి ప్రవాసులు ఎవరికి చేతనైనంత వారు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఎంతో ఉంటుందని చెప్పారు. న్యూయార్క్‌లో హడ్సన్ రివర్ ఫ్రంట్, లండన్‌లో థేమ్స్, సియోల్ నగరంలో రివర్ ఫ్రంట్లతో పాటు టోక్యో నగరంలో వాటర్ ఫ్రంట్లను పరిశీలించామని, ఇదే కోవలో హైదరాబాద్ నగర అభివృద్ధికి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ను చేపట్టామని తెలియజేశారు. కాలుష్యం కారణంగా ఢిల్లీ నగరం స్తంభించిపోయే పరిస్థితులను గమనిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల నుంచి గుణపాఠం నేర్చుకోవలసిన అవసం ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించడంలో అందరి సహకారం కావాలని రేవంత్ రెడ్డి కోరారు.

## పోలీస్ వ్యవస్థలో మహిళా కమాండో స్పెషల్ టీం

మొదటి పేజీ తరువాయి



అన్ని రంగాలలో ముందుండాలన్న ఆశయంతో నిర్మల్ ఎస్పీ తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం అన్నారు. ఇటీవల మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురు మహిళలను శివంగి టీమ్ ఎంత కృషి చేసి కనుగొన్నదీ, వారి చొరవ, ధైర్యసాహసాలు అభినందనీయమని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ విధంగా శివంగి టీమ్‌లను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణ కష్టం అనుకోకుండా, ఆసక్తితో చేయాలని మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ జిల్లాలో కూడా లేని విధంగా, మహిళలు పురుషులతో సమానంగా ముందుకు రావాలన్న సంకల్పంతో, ఎంపిక చేసిన మహిళలకు 45 రోజుల కఠోర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. దేశంలోని త్రివిధ దళాలలో ఉన్న స్పెషల్ కమాండో ఫోర్సులు, ఆర్మీ కమాండోలు, నేవీలో మార్కోస్, అలాగే ఎన్ఎస్జీ, ఎస్పీజీ వంటి అత్యుత్తమ బలగాలు, మన రాష్ట్రంలో గ్రేహౌండ్స్ బలగాలు పనిచేస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు మహిళ కమాండోలు ఏ రాష్ట్రంలో లేరని ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వినూత్న ఆలోచనలతో 'టీం శివంగి'ని తయారు చేయడం జరిగిందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల వెల్లడించారు. ఈ టీమ్‌కు అధునాతన ఆయుధాలపై శిక్షణ ఇచ్చారు. వాటిని వినూత్న రీతిలో వాడేలా తీర్చిదిద్దారు. తెలంగాణ పోలీసులలో అత్యాధునిక నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి, జిల్లా స్థాయిలో పరిచయం చేశారు. ఈ టీమ్‌ను పురుష పోలీసు కానిస్టేబుల్ స్థాయికి ధీటుగా తీర్చిదిద్దినట్టు ఆమె తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు శారీరక దృఢత్వం పెంపొందించడమే కాకుండా, రన్నింగ్ రేసులు, వెర్టికల్ రోప్ క్లైంబింగ్, మనుగడ పద్ధతులు, యుద్ధ తంత్రాలు, పేలుడు పదార్థాల వినియోగం, అన్ని రకాల ఆయుధాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా ఆధునిక టెక్నాలజీతో కూడిన ఆయుధాలపై ఫైరింగ్, ఆయుధాల నిర్వహణ, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నావిగేషన్, ఆకస్మిక వ్యూహాలు రూపొందించడం, శత్రు కదలికలు అంచనా వేయడం, అడవిలో సంకేతాలను అర్థం చేసుకోవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడులు, ఎదురు దాడులపై శిక్షణ అందించారు. అంతేకాకుండా, ఒక్కొక్కరిని ఒక్కో విభాగంలో నిపుణులుగా తీర్చిదిద్దారు. కొంతమందికి యుద్ధ తంత్రాలపై, మరికొంతమందికి ఫీల్డ్ సిగ్నల్స్, ఇంకొంతమందికి ఫైరింగ్, మరో వర్గానికి నిఘా వ్యవస్థలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరందరినీ ఒక సమర్థవంతమైన స్పెషల్ టీమ్‌గా రూపొందించి, జిల్లా పోలీసు వ్యవస్థలోకి సమర్థంగా ప్రవేశపెట్టారు. ఈ ప్రయోగం ద్వారా మహిళా భద్రత, సామర్థ్యాలు, సమానతకు కొత్త దిశగా అడుగులు పడుతున్నారు. "టీం శివంగి" రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఆదర్శంగా నిలిచే అవకాశముంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు నక్సలైట్ల వారసులు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. శనివారం హైదరాబాద్ లోని బర్కత్ పురాలో బీజేపీ నాయకులతో బండి సంజయ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు నక్సలైట్ల వారసులని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటారా.. అని మండిపడ్డారు. 15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామన్న మజ్లిస్‌ను గెలిపించేందుకు కుట్ర చేస్తారా.. అని సీరియస్ అయ్యారు. మజ్లిస్ మాటలకు హిందూ సమాజమంతా రగలిపోతోందని అన్నారు. విప్‌కు భయపడి ఓటింగ్‌కు దూరమైనా, మజ్లిస్‌కు ఓటేసినా మీ రాజకీయ భవిష్యత్తు ఖతమే అని కార్పొరేటర్లకు సూచించారు. వక్ఫ్‌పై మజ్లిస్ బహిరంగ సభకు కాంగ్రెస్సే కారణమని అన్నారు. కాంగ్రెస్ నేతలు స్పాన్సర్ చేస్తేనే మజ్లిస్ నేతలు సభ పెట్టుకోగలిగారని తెలిపారు. దమ్ముంటే తెలంగాణలో వక్ఫ్ ఆస్తులు, ఆదాయ వ్యయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాముడి వారసులెవరో.. రజకార్ వారసులెవరో ప్రజలకు తెలుసని అన్నారు. అనంతరం జీహెచ్‌ఎంసీ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.

## సౌతాఫ్రికా నుండి భారత్‌కు రానున్న 8 చిరుతలు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): భారత్ కు మరో 8 చీతాలు రానున్నాయి. సౌతాఫ్రికాలోని బోట్స్ వానా నుంచి చీతాలను తీసుకురానున్నారు. రెండు విడతల్లో చీతాలు రానున్నట్లు జాతీయ పులుల సంరక్షణ కమిటీ మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి సమాచారమిచ్చింది. మేలో 4 చీతాలు భారత్‌కు చేరుకుంటాయని అధికారులు తెలిపారు. తర్వాత మరో నాలుగు చిరుతలను తీసుకురానున్నట్లు వెల్లడించారు. కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రి భూపేంద్ర యాదవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నేతృత్వంలో భోపాల్‌లో జరిగిన చిరుత ప్రాజెక్ట్ సమీక్ష సమావేశంలో ఎన్‌టీసీఏ అధికారులు ఈవిషయాన్ని వెల్లడించినట్లు తెలుస్తోంది.

**చిరుతల ప్రాజెక్టు కోసం రూ.122 కోట్లు ఖర్చు**

దేశంలో చిరుత ప్రాజెక్ట్ కోసం ఇప్పటివరకు రూ.112 కోట్లకు పైగా ఖర్చు చేశామని, అందులో 67 శాతం మధ్యప్రదేశ్‌లో చిరుత పునరావాసానికి వెళ్లిందని అధికారులు తెలియజేశారు. 'ప్రాజెక్ట్ చీతా' కింద చిరుతలను రాజస్థాన్ సరిహద్దును ఆనుకొని ఉన్న గాంధీ సాగర్ అభయారణ్యంలోకి దశలవారీగా తరలించనున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి మధ్యప్రదేశ్ రాజస్థాన్ మధ్య అంతర్-రాష్ట్ర చిరుత సంరక్షణ ప్రాంతాన్ని ఏర్పాటుచేయడానికి సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరిందని తెలిపారు. అంతేకాకుండా, కూనో నేషనల్ పార్క్‌లో 26 చిరుతలు ఉన్నాయని అటవీ అధికారులు తెలియజేశారు. 2023 ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికా నుండి కూనో నేషనల్ పార్కుకు 12 చిరుతలను తీసుకొచ్చినట్లు తెలిపారు. కాగా అ మరో 14 పిల్లలకు జన్మనిచ్చాయని వెల్లడించారు. వాటిలో 16 బహిరంగంగా అడవిలో ఉండగా మరో 10 చీతాలు పునరావాస కేంద్రంలో (ఎన్‌క్లోజర్లు) ఉన్నాయన్నారు. ఉపగ్రహ కాలర్ ఐడీలను ఉపయోగించి నిరంతరం చిరుతలను పర్యవేక్షణ జరుగుతుందన్నారు.

## ఆన్ లైన్ పేమెంట్లు చేసేముందు జాగ్రత్త



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా మతపరమైన యాత్రికులు, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఆన్‌లైన్ బుకింగ్ మోసాల గురించి హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ I4C శనివారం ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. ఆన్ లైన్ పేమెంట్లు చేసేముందు ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలిని సూచించింది. పేమెంట్ చేసే ముందు ఉపయోగించే వెబ్ సైట్లను ఒకసారి చెక్ చేసుకోవాలని తెలిపింది. గూగుల్, ఫేస్ బుక్, వాట్సాప్ లలోని వచ్చిన లింకులపై క్లిక్ చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అధికారిక ప్రభుత్వ పోర్టల్స్ లేదా నమ్మకమైన ట్రావెల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే బుకింగ్‌లను చేసుకోవాలని హోంమంత్రిత్వ శాఖ కోరింది. ఏదైనా మోసం జరిగితే పౌరులు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయడం ద్వారా జరిగిన మోసాలను వెంటనే తెలపాలని కోరింది. కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ బుకింగ్‌లను అధికారిక పోర్టల్ www.heliyatra.irctc.co.in ద్వారా మాత్రమే చేయవచ్చు. సోమనాథ్ ట్రస్ట్‌కు గెస్ట్ హౌస్ బుకింగ్‌లను ట్రస్ట్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా చేయవచ్చని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. నకిలీ వెబ్‌సైట్‌లు, మోసపూరిత సోషల్ మీడియా పేజీలు, ఫేస్‌బుక్ పోస్టులు,గూగుల్ వంటి సెర్చ్ ఇంజన్‌లలో పేమెంట్స్ ప్రకటనల ద్వారా ఈ మోసాలు జరుగుతున్నాయని పేర్కొంది. ఈ మోసాలలో ప్రొఫెషనల్‌గా కనిపించే నకిలీ వెబ్‌సైట్‌లు,సోషల్ మీడియా ప్రొఫైల్‌లు,కేదార్‌నాథ్, చార్ ధామ్‌లకు హెలికాప్టర్ బుకింగ్ వంటి సేవలను అందించే నకిలీ వాట్సాప్ ఖాతాలను సృష్టించడం జరుగుతుంది జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. ఇటువంటి మోసాలను అరికట్టడానికి ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అన్ని చర్యలు చేపట్టింది. ఆన్ లైన్ మోసాలను ముందే గుర్తించేందుకు గూగుల్, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి ఐటీ మధ్యవర్తులతో స్కామ్ సంకేతాలను క్రమం తప్పకుండా షేర్ చేస్తుందని తెలిపింది. కేంద్రం సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌లను గుర్తించి సంబంధిత రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలను కూడా అప్రమత్తం చేస్తుందన్నారు.

ప్రజలను రక్షించడానికి నకిలీ వెబ్‌సైట్‌లు, ప్రకటనలు,నకిలీ సోషల్ మీడియా ఖాతాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుంది. అటువంటి మోసాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో అనుమానితులను తనిఖీ చేసే, నివేదించే ఫీచర్ అభివృద్ధి చేయబడిందని హోంమంత్రిత్వ శాఖ తెలిపింది.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మే మొదటి వారం నుండి వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డిఎండిసిఎస్ఓలో కంట్రోల్ రూం ఏర్పాటు

## టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చుని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చుని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు.

**ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ :**

9347416178 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చుని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులు లేనివారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చుని, రేషన్ కార్డులు లో పేరు అదనంగా జత చేయదానికి మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 7, 2025 నుండి ఈ ప్రక్రియ కొనసాగుతుందని మీ సేవ నందు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అర్హులను గుర్తించి వారికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. జిల్లా ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చునీ ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉద్యమకారుల ప్లీనరికి తరలిరాండి



ములుగు, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): ఈ నెల 21 న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ప్లేనరికి ములుగు జిల్లాలోని ఉద్యమ కారులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా ఉద్యమ కారుల ఫోరం ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం ములుగు లోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లీనరీలో చెందిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంటి భద్రయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యమ కారులు అందరు తప్పనిసరిగా ప్లీనరీకి హాజరు కావాలని కోరారు. ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్లీనరిణి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రతి ఉద్యమ కారుడికి గుర్తింపు కార్డు, 250 గజాల ఇంటి స్థలం, 25000 పింఛను, బస్ పాస్, ట్రెయిన్ పాస్, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి,సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్ నర్ర భద్రయ్య, జాజా నర్సింహులు, చిగురు దేవేందర్, అన్న సాంబయ్య, రెడ్డి.సంధ్య రెడ్డి, యాస పూలమ్మ, యాస కమలమ్మ, సామ సరోజన, యేనాల ఉపేంద్ర, సామ సమ్మక్క, రేగుల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో భూభారతి చట్టం





## ప్రతి ఒక్కరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి

## ఇబ్బందులు లేకుండా ధాన్యం కేంద్రాలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు శనివారం జిల్లాలోని చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం రైతువేదికలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేశ్, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025, ప్రవేశపెట్టిందని ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టంపై ప్రతి ఒక రైతు వివరాలు అడిగి తెలుసుకోవా లన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి మాట్లాడు తూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరిం చడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని కోర్టు వరకు వెళ్లి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు నడుచుకొనేవారని, ఇప్పుడు నాథన్ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. అంతకుముందు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ చట్టం యొక్క వివరాలను రైతులకు, హాజరైన ప్రజలందరికీ చదివి వినిపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అర్థమయ్యే రీతిలో చెప్పారు. గ్రామంలోని రైతులు కృష్ణారెడ్డి, వెంకన్న, కమలాకర్ తదితరులు చట్టంలోని కొన్ని కొన్ని విషయాల పై వివరాలు కోరగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వారి సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాల పై వివరించారు. అనంతరం చిన్న గూడూరు మండల కేంద్రం, పర్వతగిరి గ్రామం సోమ్లా తండాలోని సహకార శాఖ ఆధ్వర్యంలో నడిచే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని టార్పాలిన్స్, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, మాయిశ్చర్ వచ్చే విధంగా చూసుకుని ఎఫ్.సి.ఐ నామ్స్ ప్రభుత్వ సూచనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే సంబంధిత రైతుకు డబ్బులు పడే విధంగా సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిని కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ఖతం

## గ్యారెంటీల అమలులో ఘోర వైఫల్యం

## దమ్ముంటే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

## బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



పెద్దమందడి ఏప్రిల్ 19 తీన్మార్ న్యూస్ : ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభతో రాష్ట్రంలో కాంగ్రెస్ పని ఖతం కాకతప్పదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ జోస్యం చెప్పారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంతో పాటు జగత్ పల్లి, మణిగిల్ల, ఆల్వాల్, చిన్న మందడి గ్రామాల్లో శ్రీధర్ అధ్వర్యంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు, రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని,అందుకే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్రామాల్లో తిరగడానికి జంకుతున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని శ్రీధర్ సవాల్ విసిరారు. 15 నెలల రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి విధ్వంసానికి గురైందని ధ్వజమెత్తారు.ఐదేళ్ళ తన పదవీకాలంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపారని అన్నారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రోడ్ల విస్తరణ, చేరువుల మరమ్మత్తు మెడికల్ కాలేజ్,జె.ఎన్.టి.యు కాలేజ్,అగ్రికల్చర్ కాలేజ్,లక్ష ఎకరాలకు సాగు నీళ్ళు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని ఉంచారని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఆగిపోయి,సంక్షేమ పథకాల కోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కెసిఆర్ హయాంలో తెలంగాణ సుభిక్షంగా అభివృద్ధిలో ఉన్నదని, అటువంటి తెలంగాణను కాంగ్రెస్ అధోగతి పాలుజేసిందని, అందుకే ప్రజలంతా సమాయత్తమై ఈ ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి పాలనను అడ్డుకోకుంటే రాష్ట్రం మరింత విధ్వంసానికి గురవుతుందని హెచ్చరించారు.పెద్దమందడి మండలం జగత్ పల్లి, మనిగిళ్ళ, పెద్దమందడి, అల్వాల, పెద్దమందడి చిన్నమందడి గ్రామాల సమావేశాల లో మట్లాడి బారస రజతొస్తావా పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేణు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి , మణిగిల్ల శ్రీనివాస్ గౌడ్, గోపాల్ పెట్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ , గొర్ల కాపరుల డైరెక్టర్ నాగేంద్ర యాదవ్ , చిట్యాల రాము, కోట్ల వెంకటేష్, శివ గౌడు మరియు లక్ష్మణ్ గౌడ్ , సేనాపతి , బి,ఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గురు గోశాలకై గడ్డిని దానంగా ఇచ్చిన అల్వాల్ గ్రామస్తులు

## గోమాతాల మేతకై సహకరించిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపిన

## గోశాల వ్యవస్థాపకుడు : ఏర్పుల రాములు విరాట్

పెద్దమందడి ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్ ) వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దివ్య ఆశీస్సులతో ఏర్పాటు చేయబడిన, జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోశాలకు.. గోవుల మేతకై గోమాత ప్రియులు జి. సాయి రెడ్డి, ఏం బాలిరెడ్డి, గొల్ల పసుల సాయిలు, ఎం కొండారెడ్డి, సునీల్, గోవుల సంరక్షణకై శనివారం ఉదయం గడ్డిని దానంగా ఇచ్చారు. ఈ క్రమంలో గోశాల వ్యవస్థాపకుడు ఏర్పుల రాములు విరాట్ యాదవ్ దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ. యుగ తులసి గో మహా క్షేత్రం, మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ చైర్మన్ కె.శివ కుమార్ ఆధ్వర్యంలో గోవులను తీసుకొని రావడం జరిగిందని ,గో ఉంటే నే మానవుని మనుగడ ఉంటుంది అని, ప్రతి ఒక్కరూ గోవులను కాపాడుకోవాలని తెలిపారు.



# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

## ఆధార్ తరహాలో భూధార్ సంఖ్య కేటాయింపు

## భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శనివారం ములుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో, గోవిందరావు పేట మండలం కేంద్రం లోని రైతు వైదికలో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చుని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చుని సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చుని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, తహసీల్దార్లు విజయ భాస్కర్, సృజన్ కుమార్, ఎం పి డి ఓ లు రామక్రిష్ణ, జవహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# లూయిస్ అంధుల పాఠశాలను సందర్శించిన బెటాలియన్ సిబ్బంది



మామునూర్, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూర్ నాలుగవ బెటాలియన్ కమాండెంట్ బి.రామ్ ప్రకాష్ ఆదేశాల మేరకు అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా, సీ కంపెనీ అధికారులు మరియు సిబ్బంది కొత్తవాడ (ఆటోనగర్) లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలను సందర్శించి వారికీ నిత్యావసర వస్తువులు, పండ్లు, స్కూల్ బాగ్స్ అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీ కంపెనీ ఆర్ఐ కిరణ్, ఆర్ఎస్ఐలు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం

ధాన్యం కొనుగోలుపై కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి

తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు

సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై విసీ ద్వారా మంత్రి ఉత్తమ్ సమీక్షా




ములుగు జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డ బ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అప్పలనాయుడు, ఈ ఈ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని పాల్గొన్నారు.

## కేసిఆర్ తెలంగాణకు శ్రీ రామరక్ష

స్థానిక ఎన్నికలు పెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు

బడే నాగజ్యోతి మాజీ జడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్

రామప్ప లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించిన ఘనత బిఆర్ఎస్ దే

ఫోటోకాల్ లేకుండా మంత్రి కొడుకు అధికార కార్యక్రమాలలో పాల్గొనడం సిగ్గుచేటు.. పోరాడదాం.. హక్కులను సాధించుకుందాం..

అబద్ధాలు అంటేనే కాంగ్రెస్ అడ్డా

రజతోత్సవ సభను విజయవంతం చేయండి



ములుగు, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు నియోజకవర్గంలోని కోత్తగూడ మండలంలో జరిగిన సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమ్మనబోయిన వేణు అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నదన్నారు, ఒక్కొక్కరు ఒక బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్ల చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని, రైతు బంధు లేదు, రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, అన్నారు ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృదిచేసే ప్రభుత్వం కాదని తెలిపారు. ప్రజలు,రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని,అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ మాత్రమే తెలిపారు. తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో %ాణజమీా% వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరన్న, నెహ్రూ నాయక్, ఢిల్లీ మోహన్ రావు, సురేష్ నాయక్, భూపతి, తిరుపతి, సాయి కిరణ్, రమేష్ నాయక్, సంతోషరాణి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా రివ్యూ సమావేశానికి హాజరైన మొగిలి సునీతా




హనుమకొండ, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): శనివారం ఎఐసిసి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళల సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిపిసిసి మహిళా ప్రెసిడెంట్ మొగిలి సునీతా రావు ముదిరాజ్ హనుమకొండ జిల్లా మహిళా రివ్యూ సమావేశానికి హాజరై హాజరయ్యారు. అంతకముందు మరియు హన్మకొండ డ జిల్లాలో అంబేద్కర్ విగ్రం వద్ద పూలమాలలు వేసి జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ యాత్రను ప్రారంభించి అశోక జంక్షన్ వరకు కొనసాగించారు. తర్వాత కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర 50 రూ పెంచినందుకు నిరసన కార్యక్రమం దిష్టిబొమ్మ దగ్ధం చేపట్టడం జరిగింది తదుపరి సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సభ్యత్వాలు ఆధారంగా వారందరికీ ఆర్డర్ కాపీలు స్టేట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు చేతి మీద ఇవ్వడం జరిగింది హనుమకొండ డిసిసి ప్రెసిడెంట్ పశ్చిమ నియోజకవర్గ సభ్యులు డిసిసి భవన్ లో స్టేట్ ప్రెసిడెంట్ ని సత్కరించడం జరిగింది

## నిర్దేశిత సమయానికి పుష్కరాల పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం మహదేవ్ పూర్ మండలంలోని కాళేశ్వరంలో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ చేపట్టిన పనులను పరిశీలించి విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సైనిక స్కూల్ ను వరంగల్ నుండి కరీంనగర్ కు తరలించే ఆలోచన విరమించుకోవాలి

బొట్ల మనోహర్ బహుజన విద్యార్థి సంఘం కె.యూ ఇంచార్జి




హనుమకొండ, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): 2016 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాకు ప్రకటించిన కేంద్ర సైనిక స్కూల్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లాకు తరలించుకో పోయే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ లో ప్రధాన గ్రంధాలయం ముందు ఏర్పాటు చేసుకున్న ముఖ్య కార్యకర్తల సమావేశంలో బహుజన విద్యార్థి సంఘం కె.యూ ఇంచార్జి,హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ వాస్తవానికి 2016 లోనే కేంద్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాకు సైనిక స్కూల్ ను ప్రకటించిందని కానీ అప్పుడున్న ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ జిల్లాలో ఆ స్కూలుకు కావలసిన స్థల సేకరణలో నిర్లక్ష్యం చేసిందని దాని ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇక్కడ స్కూలు పెట్టలేదని దాని ద్వారా విద్యార్థులు నష్టపోయారని దీనికి ముమ్మాటి కారణం కె.సి.ఆర్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల కోసం చొరవ తీసుకుని సైనిక స్కూల్ ను వరంగల్ జిల్లాలో నెలకొల్పేల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వరంగల్ జిల్లా ఎం.పి కడియం కావ్య కలిసి వినతిపత్రం అందజేశారని తెలిపారు. దీనిని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉన్నదని అదేవిధంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ వరంగల్ జిల్లాలో కేంద్ర సైనిక స్కూల్ నెలకొల్పాకుండా దానిని కరీంనగర్ జిల్లాకు ఇవ్వమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలసి వినతిపత్రం ఇవ్వడం చాలా సిగ్గుచేటని ఆయన కేవలం కరీంనగర్ జిల్లా కేంద్రమంత్రి కాదని దేశానికి మొత్తం అని వరంగల్ జిల్లా కూడా దేశంలో బాగామని అది ఆయన మరిచిపోతున్నారని వరంగల్ జిల్లా అభివృద్ధికి అడ్డుపడుతున్నారని వరంగల్ జిల్లాకు అన్యాయం చేయాలని చుస్తే ఊరుకోమని వెంటనే ఏదైతే సైనిక స్కూల్ కరీంనగర్ కు ఇవ్వమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఇచ్చిన లెటర్ ను వెనక్కి తీసుకోవాలని కేంద్ర సైనిక స్కూల్ ను వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసేలా సహకరించాలని కోరారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం నాయకులు వర్కల ప్రసన్న కుమార్ దుర్గం మహేష్ హరిక్రిష్ణ చక్రవర్తి సాగర్ సందీప్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూ భారతి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి నిపుణుల క్షమిటితో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా. పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం. లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాలని కానీ భూ భారతి చట్టంలో తహశీల్దార్ నుండి ఆర్డిఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ నకు వెళ్లాడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి ఏడాది భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను నవనీకరణ చేస్తారని తెలిపారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లోని రికార్డులు ఆధారంగా బ్యాంకర్లు రుణాలు ఇస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచు కోవాలని, చట్టంపై ప్రతి ఒక్కరూ సమగ్రమైన అవగాహన కలిగిఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ప్రభుత్వ పరంగస్ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూములకు హక్కులు, పట్టాదారు.పాసు పుస్తకాలు అందచేస్తామని, భూమి వివరాలను కూడా మ్యాపులోపొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున రెవెన్యూ అధికారులు సమగ్రమైన, స్పష్టమైన అవగహన కలిగి ఉండాలని ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 4 మండ లాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. వచ్చే నెలలో మన జిల్లాలోఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ చట్టాన్ని. పటిష్టంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని, అందరం కలిసి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడు తుందని రైతులు అవగహన కలిగి ఉండాలని, ఏదేని సహాయతకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డులాగే భూధార్ కార్డు జారీ చేస్తామన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్లో అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో దరఖాస్తుకు పది రూపాయల ఫీజు చెల్లిస్తే తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్ గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ లోపంలేని సమాజాన్ని నిర్మిద్దాం

7వ రాష్ట్రీయ పోషణ పక్షం 2025



నడికూడ, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): శనివారం సిడిపిఓ కే స్వాతి అధ్యక్షతన హనుమకొండ జిల్లా పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నడికుడ మండలంలోని నర్సక్క పల్లి గ్రామంలో జాతీయ పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జెట్టి జయంతి హాజరై మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ముఖ్యంగా నిర్వహించే. కార్యక్రమాలు మొదటిది ఆరోగ్య లక్ష్మి రెండవది ప్రీస్కూల్ మూడోది లోపోషణతో బాధ పడే పిల్లల పోషణస్థితిని మెరుగుపరిచే విధంగా అంగన్వాడి టీచర్స్ పని చేయాలని సూచించారు. పోషణ పక్షంలో భాగంగా ఏప్రిల్ 8 నుండి 22 వరకు ప్రతి గ్రామంలో పోషణ కార్యక్రమాలు నిర్వహించి పోషణ లోపం లేని సమాజం నిర్మించేలా కృషి చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే ఒక్కపూట భోజనం సద్వినియోగం చేసుకోవాలి, పౌష్టిక ఆహారం తీసుకుంటేనే పుట్టే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారున్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల కు సీమంతలు, 6 నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసనలు మరియు అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే మరియు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరకాల తహసిల్దార్ టి విజయలక్ష్మి నడికూడ తహసిల్దార్ నాగరాజు నడి కూడా మండల వైద్యాధికారి కే దివ్య, ఎంపీడీవో నడికుడ విమల సఖి అడ్మిన్ హైమావతి,పోషణ అభియాన్ డిస్టిక్ కోఆర్డినేటర్ సుమలత డిహెచ్ఈడబ్ల్యు కోఆర్డినేటర్ కళ్యాణి ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి హేమలత పుణ్యవతి రోజా రాణి మంజుల సునీత రాణి నజీమ పర్వీన్ ఉమాదేవి పోషణ అభియాన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ బిక్షపతి జిల్లా బాలల పరిరక్షణ విభాగం విజయకుమార్ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ గర్భిణీ స్త్రీలు పిల్లలు మొదలగు వారు పాల్గొన్నారు.



# గ్రామాల వారీగా కులగణన లెక్కలు ప్రకటించాలి

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలి

## పులి దేవేందర్ ముదిరాజ్ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు

## అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మెపా జిల్లా అధ్యక్షులు




ములుగు, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషినల్స్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అధ్వర్యంలో ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలిని, మేమెంతో మాకు అంతా వాటా అన్ని రంగాల్లో కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు, అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ సంయుక్తంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి అగ్ర వర్ణాల చేతిలో, వారి మోసపూరిత మాటలకు బీసీలు అన్ని రంగాల్లో అణిచివేతకు, అవమానాలకు, అభివృద్ధికి, వెనుకబాటు గురి అవుతునే ఉన్నారు. కానీ వారి బతుకుల్లో ఎక్కడ మార్పు కనబడడం లేదు. కావున ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన లెక్కలను గ్రామాల వారీగా ప్రకటించి, కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్స్ ఇవ్వాలని, లేనియెడల ప్రతి జనరల్ స్థానాల్లో బీసీలు అత్యధిక స్థానాల్లో పోటో చేసి బీసీల సత్తా ఏంటో నిరూపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుండి అశోక్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పోలుదాసరి రాము ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, చోప్పరి రాజేందర్ ముదిరాజ్, మల్లేబోయిన వెంకటేష్ ముదిరాజ్, మల్లికార్జున్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వినయ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



ఆత్మకూర్ ఏప్రిల్ 19 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామానికి చెందిన ఆత్మకూరు మండలం కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉలుపాల వినయ్ కుమార్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతమ్మ శుక్రవారం రోజు స్వర్గస్తులయ్యారు.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి శనివారం రోజు వినయ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట టీపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత కార్మిక సంఘ విభాగ అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్,మూలమల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి రాజశేఖర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఏ సుధాకర్, ఎస్ సి అధ్యక్షుడు ఆనంద్ కుమార్, ప్రతాపరెడ్డి, యుగంధర్ రెడ్డి ,శేఖర్, కే శేఖర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ సహపంక్తి భోజనం



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని ముద్దునూరులో సన్న బియ్యం లబ్ధిదారుడు దిద్దే సరోజన చేరాలు కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. మీతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలా మంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కుని తినేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూరేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసిన సన్నబియ్యం భోజనం చాలా బాగుందని, మన ప్రాంతంలో రైతులు పండించిన వరిధాన్యపు బియ్యాన్ని మనం తినే అవకాశం దక్కడం అదృష్టంగా భావించాలని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా రేషన్ దుకాణాల్లో బియ్యం నిల్వలు లేకుండా ప్రతీకార్డుదారు సన్నబియ్యం తీసుకెళ్తున్నారన్నారు. ఇప్పటి వరకే రేషన్ దుకాణాల్లో 90శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కాలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్ష బ్లాకుల అభివృద్ధిలో భాగస్వామ్యమై సహకరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి గంగారం మండలం దేశంలోనీ ఆకాంక్షిత (ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం) డెల్టా ర్యాంకింగ్ ల లో తెలంగాణ లోని మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం అగ్రస్థానం అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానం సంపాదించినందులకు అందుకు కృషి చేసిన జిల్లా అధికారులకు అదే విధంగా మండల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఆకాంక్షల బ్లాకుల కార్యక్రమం అనే ఈ పథకం నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అభివృద్ధి భాగస్వాములతో కలిసి ప్రారంభించబడింది. ఇందులో మన జిల్లా నుండి గంగారం మండలం ఎంపికైన విషయం అందరికి తెలిసిందే. ఈ కార్యక్రమం ప్రధానంగా వెనుకబడిన బ్లాకులలో జీవన ప్రమాణాలు మెరుగుపరచడం లక్ష్యంగా పనిచేస్తుంది.

### ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు

వెనుకబడిన ప్రాంతాల్లో ప్రాథమిక అవసరాలపై దృష్టి పెట్టి అభివృద్ధిని వేగవంతం చేయడం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలలో పురోగతిని ప్రోత్సహించడం, పోటీదారులుగా బ్లాకులు పనిచేసేలా చేయడం ద్వారా మంచి పాలన సాధించడం, పరిణామ సూచికల ఆధారంగా ర్యాంకింగ్ ఇవ్వడం ద్వారా పనితీరును కొలవడం. ఆరోగ్యం పోషణ, విద్య, వ్యవసాయం నీటి వనరులు, ఆర్థిక అభివృద్ధి మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి ప్రధాన లక్షణాలుగా వివిధ రంగాలలో డేటా ఆధారంగా ప్రతినిత్యం మానిటరింగ్ చేయడం, స్థానిక పరిపాలన వ్యవస్థల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి చేయడం వలన అభివృద్ధి సాధ్యమైతుంది. సామాజిక ఫలితాలు అభివృద్ధిని పెంపొందించడంలో, జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో కలిసి హెల్త్ అండ్ న్యూట్రీషియన్, విద్య, సామాజిక అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వ్యవసాయ, వ్యవసాయేతర అభివృద్ధి తదితర విభాగాలలో మండలంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయుటలో అన్ని శాఖలు ఏవిధంగా అయితే సమన్వయంతో పనిచేశారో అదే విధంగా పనిచేస్తూ అన్నింటిలో వంద శాతం అభివృద్ధి జరిగేలా చూడాలని గంగారం మండలాన్ని రాష్ట్రానికి, దేశానికి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలన్నారు.

### ఇందుకు శాఖ పరంగా వారి వివరణాత్మక సందేశాలు

డాక్టర్ ప్రత్యూష, మెడికల్ ఆఫీసర్: నీతి ఆయోగ్ వారు ఇచ్చిన 7ఆరోగ్య సూచికల లో బాగంగా మాత శిశు సంరక్షణ, క్షయవ్యాధి నిర్మూలన,అసంక్రమణ వ్యాధుల స్క్రీనింగ్ ను గంగారం మండలంలో సంపూర్ణ సత్ఫలితాలను సాధించడంలో గంగారాం మండల పరిదిలో పనిచేయు %ూూనాూ%లు, %ూచీవీ%లు, పర్యవేక్షక సిబ్బంది అంకిత భావంతో ఆరోగ్య కార్య క్రమాలను సమర్ధవంతంగా అమలు చేయటం ద్వారా దేశంలోని ఆకాంక్ష మండలాలు 500 లలో గంగారం మొదటి స్థానం లో నిలిచింది . ఇదే స్ఫూర్తి తో ఆరోగ్య కార్యక్రమాలను క్రమంతప్పకుండా పూర్తిచేస్తు ,ప్రజా ఆరోగ్యం లో మండలాన్ని ఎల్లపుడు ముందంజలో ఉంచటానికి కృషి చేస్తాము.

ఎం.పి.డి.ఓ: ఆస్పిరేషనల్ బ్లాకులో నీతి అయోగ్ లక్ష్యాలను అభివృద్ధి వైపుకు తీసుకెళ్తా%శీ.





మండల వ్యవసాయ అధికారి: మండలంలో వ్యవసాయం చేసుకునే రైతులకు నీతి అయోగ్ సూచికలను మెరుగు పరచడంతో పాటు అన్ని విధాలుగా రైతులకు సహకారాన్ని అందిస్తాం.

మండల విద్యాధికారి: పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు పిల్లల యొక్క హాజరు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్య అందించేందుకు సహకరిస్తాం.

సి.డి.పి.ఓ: అంగన్వాడి పిల్లలలో పోషకాహార లోపాన్ని గుర్తించి, సామ్, మామ్ పిల్లలను యొక్క ఎదుగుదలకు తోడ్పాటు అందజేస్తా.



ఆస్పిరేషనల్ బ్లాకు అధికారి: శ్రీనాథ్ హాల్కే : గ్రామీణ అభివృద్ధి లక్ష్యంతో, నేను నీతి ఆయోగ్ నిర్ణయించిన ఐదు ప్రధాన థీమ్‌లను, అభివృద్ధిని వేగవంతం చేయడంలో స్థానిక పరిపాలనతో కలిసి డేటా ఆధారిత ప్రణాళిక, పర్యవేక్షణ, మరియు సామూహిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాను. ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తాను.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, సి.పి.ఓ సబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆర్. సత్యనారాయణ మూర్తి, మైనింగ్ అధికారిడి.ఈ.ఓ రవీందర్ రెడ్డి, ఈ ఈ పంచాయతీ రాజ్ అధికారి విద్యాసాగర్, మిషన్ భగీరథ ఈ ఈ కృష్ణారెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, గంగారం ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం అధికారి శ్రీనాథ్ హాల్కే, గంగారం ఎం.పి డి.ఓ , గంగారం పి.హెచ్. సి డాక్టర్ ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

## రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే మద్దతు ధరకు విక్రయించుకోవాలి

## ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు

## తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షాలపై అవగాహన కల్పించాలి

## కొనుగోళ్లపై జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ




జనగామ జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం, రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి, రైతుల చిరునామా, ఫోన్ నంబరులను సరైన విధంగా నమోదు చేయాలని, అధిక సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాల దృష్ట్యా వాతావరణానికి అనుగుణంగా తగిన జాగ్రత్త చర్యలు ముందుగానే చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ఐకేపీల ద్వారా (114), ప్రాథమిక సహకార సంఘాల ద్వారా (67)తో మొత్తంగా (181) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు (1,493) రైతుల వద్ద (8091) మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అలాగే (85) మంది రైతుల నుంచి (305) మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అదే విధంగా (1,408) రైతుల వద్ద (7786) మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో మొత్తం (4,200) టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని, తడిసిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమ అయ్యేంతవరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో రా రైస్ మిల్లులు (42), బాయిల్డ్ రైస్ మిల్లులు (18)తో మొత్తంగా (60) రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. ధాన్యంపై ఎవరూ కూడా కోతలు పెట్టకూడదని, మిల్లుల్లో హమాలీలను అధిక సంఖ్యలో నియమించుకొని ధాన్యం బస్తాలను త్వరగా అన్ లోడింగ్ చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డీపీసీ అధికారులు టీంల వారీగా ఒక మండలంలోని నాలుగు పీపీసీ కేంద్రాలను సందర్శించి, అక్కడి రైతులకు ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షాలపై అవగాహన కల్పించాలన్నారు. కొనుగోళ్లు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సరిగా జరిగే విధంగా, ఎక్కడా కూడా ఎటువంటి సమస్య తలెత్తకుండా జిల్లా, మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, తనిఖీ చేయాలని సూచించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం జిల్లాలోని ఎంపిడిఓలు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, జిల్లాలోని అన్ని రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు సందర్శించి, పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తదనంతరం రైతులతో మమేకమై మాట్లాడారు. ఏమైనా కోతలు జరిగాయా.. కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయ్యా.. అని అడుగగా, రైతులు స్పందిస్తూ.. కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, డి ఏం సివిల్ సప్లైహతీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి.. చారిత్రాత్మక చట్టం

## భూ భారతి ద్వారా భూములకు భరోసా

## స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): స్టేషన్ ఘనపూర్ మండలం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం పైన అవగాహన సదస్సులో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం పైన జరుగుతున్నా అవగాహన సదస్సుల్లో భాగంగా శనివారం స్టేషన్ ఘనపూర్ లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొన్నారు. ముందుగా భూభారతి చట్టంలోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ భూ సమస్య లను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు. ధరణి కంటే అత్యంత ఉత్తమ మైన పోర్టల్ భూ భారతి అని పేర్కొన్నారు. దాదాపు 10 లక్ష ల సాధాబైనామ దరఖాస్తు లను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని , భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని.. ఇలా రెవెన్యూ వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారు. అవగాహన సదస్సు లో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవలన్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందన్నారు. భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ ఉందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూమి సర్వే నెంబర్, సరిహద్దులు, పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి ముమ్మందు భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పహాణి లని ఆన్లైన్ లోనే కాక. అఫ్ లైన్ లో కూడా భద్రపరచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, మండల తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు



# నూతన భూ చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఇతర అధికారులు



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): నూతన భూ చట్టం భూభారతి ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతాయని

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం గురించి తెలియజేసేందుకే భూ భారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్డేపల్లికి చెందిన రైతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత రైతులు, భూ యజమానులు ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తీసేయడానికే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. 26 డివిజన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి చేస్తుండగా సహకరించాలని కోరారు. డివిజన్లను అభివృద్ధి చేయడానికి తనతో పాటు అధికారులను వెంట తీసుకెళ్తూ అక్కడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్రంలో భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు.

పేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు. రైతులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువాతో సత్కరించారు. కాగా





హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఇతర అధికారులతో పాటు హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు, భూయజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబలి కేంద్రాన్ని సందర్శించిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**నిర్వాహకులు పట్నం ఆనంద్ కుమార్ ను అభినందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**





ఆత్మకూరు ఏప్రిల్ 19 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామంలో అంబేద్కర్ యూత్ మరియు భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఎండాకాలం తీవ్ర దృష్ట్యా నూతనంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం రోజు నిర్వాహకులు పట్నం ఆనంద్ కుమార్ ప్రతి రోజు అంబలిని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొని అంబలిని పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించారు. ఎండాకాలం దృష్ట్యా ప్రతిరోజు అంబలిని పంపిణీ చేస్తున్న పట్నం ఆనంద్ కుమార్ ను మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిట శ్రీహరి అభినందించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి నర్సింగ్ హెూమ్ ను సీజ్

### నిబంధనలకు విరుద్ధంగా శాస్త్ర చికిత్స చేసినందుకు

### వనపర్తి జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులు





ఆత్మకూర్ ఏప్రిల్ 19 తీన్మార్ న్యూస్: - ఈనెల 8వ తేదీన శ్రీ సాయి నర్సింగ్ హెూమ్ లో స్టీల్ బర్త్ ఈ సెక్షన్ విషయంలో జరిగిన సంఘటనపై సిసి ఫుటేజ్ లో వివరాలను పరిశీలించి అనస్థీసియా డాక్టర్ నుండి వివరణ తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా అనస్థీసియా డాక్టర్ లేకుండా శాస్త్ర చికిత్స చేసినట్లు నిర్ధారించారు. కావున శనివారం రోజు వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీ సాయి నర్సింగ్ హెూమ్ నిబంధనలకు విరుద్ధంగా శాస్త్ర చికిత్స చేసినందున శ్రీ సాయి నర్సింగ్ హెూమ్ను సీజ్ చేయడం జరిగింది. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలోనే ఆసుపత్రి రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని డిఎంహెచ్వో శ్రీనివాసులు తెలిపారు.

# తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు

**హెచ్చరించిన వాతావరణ శాఖ**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. క్యూమిలోనింబస్ మేఘాలు కమ్ముకొని అక్కడక్కడ వర్షాలుపడే అవకాశం ఉంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విపరీతమైన ఎండలు, మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణం ఒక్కసారిగా మారుతోంది. సాయంత్రం వరకు ఈదురుగాలులు, వడగడ్లవానలు కురుస్తున్నాయి. ఏప్రిల్ 19న ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు గాలి వేగం గంటకు 30-40 కి.మీతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఏప్రిల్ 20న ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ జిల్లాలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.. ఇక వచ్చే మూడు రోజులు అధిక ఎండలు నమోదయ్యే అవకాశం.. ప్రస్తుతం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. అధిక ఎండ లతో పలు ఉత్తర, ఈశాన్య జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.

# జాన్ పాకలో ఎక్సయిస్ దాడులు

### 500 లీటర్ల షుగర్ పానకం ధ్వంసం.. ఇద్దరిపై కేసు నమోదు

### గుడుంబా నిర్మూలనే ధ్యేయంగా స్పెషల్ డ్రైవ్





పరకాల, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని జాన్ పాక శివారులో దాడులు నిర్వహించి గుడుంబా తయారీకై నిల్వ ఉంచిన (500) లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేసి, (5) లీటర్ల గుడుంబా, (25) కేజీల షుగర్ ను స్వాధీనం చేసుకొని బాదావత్ శ్రీను, బానోత్ సురేష్ ల పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో సీఐ పి. తాతాజీ, ఎస్ఐ వై. జ్యోతి సిబ్బంది లక్ష్మణ చారి, రవీందర్, సమ్మయ్య, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# వెదురు సాగు పై అవగాహన కల్పించాలి

**సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు మరియు ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారులకు సూచించారు. గుండాల ములకలపల్లి మరియు చంద్రుగొండ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు మరియు ఆన్లైన్ నందు డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు వెదురు సాగు వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మింగ్ సీఆర్పీల పనితీరు పై ఈ సమావేశంలో చర్చించారు. మునగ సాగు మరియు మునగాకుల సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అతను కలెక్టర్ విద్యాచందన తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా నీటి పారుదల శాఖ ఈ ఈ అర్జున్ రావు , మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, పౌరసరఫరాల శాఖ అధికారులు త్రినాథ్ బాబు, రుక్మిణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయండి

**జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్**



జగిత్యాల, ఏప్రిల్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ శంకర్ శనివారం ప్లినారీ పోస్టర్ ఆవిష్కరిచడం అలాగే వాల్ పోస్టర్ గోడకు వేయడం జరిగింది. సికింద్రాబాద్ లోని సీతఫాల్ మండి %+ఎవీజ% హాల్ జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్లినారిని జరుపుకోవడం జరుగుతుంది కావున అధిక సంఖ్యలో జగిత్యాల జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు హాజరు కావాలని కోరారు, గత అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈనెల 21 వ తేదీన హైదరాబాద్లో జరిగే ప్లీనరీ నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**మలిదశ ఉద్యమకారుల ప్రధాన డిమాండ్స్**

1. ఉద్యమకారులను గుర్తించడానికి ప్రధానమైన కమిటీ వేయాలి.
2. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి.
3. జారండ్ రాష్ట్రం తరహాలో ఉద్యమకారులకు నెలకు 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
4. ఉద్యమకారులకు (%ఐణ% కార్డు) గుర్తింపు కార్డు ఇవ్వాలి
5. ఉద్యమకారులకు పదివేల కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.

ఈనెల 21న హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల ప్లీనరీకి రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి ఉద్యమకారుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాగుల రాజు ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ కొంద్ర ప్రేమ్ కుమార్ కార్యదర్శి అరుముల్లా ఉమేందర్ నాయకులు పరకాల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ముంగిట రాజస్థాన్ బోల్తా..



ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ ఐదో విజయాన్ని నమోదు చేసింది. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో 2 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్.. 180/5 రన్స్ చేసింది. అనంతరం రాజస్థాన్‌ను 178/5 పరుగులకు పరిమితం చేసింది. రాజస్థాన్ రాయల్స్‌కు ఇది ఆరో ఓటమి కావడం గమనార్హం.

ఈ మ్యాచ్‌లో ఆర్ఆర్ కెప్టెన్ సంజూ శాంసన్ గాయం కారణంగా ఆడకపోవటంతో.. రియాన్ పరాగ్ కెప్టెన్‌గా వ్యవహరించారు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్.. బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కానీ రాజస్థాన్ బౌలర్లు సత్తాచాటడంతో లక్నో తక్కువ స్కోరుకే పరిమితమయ్యేలా కనిపించింది. 19 ఓవర్లు

## లక్నోను గెలిపించిన ఆవేశ్ ఖాన్..!

ముగిసే సరికి 153/5తో నిలిచింది. కానీ చివరి ఓవర్‌లో అబ్దుల్ సమద్ అదరగొట్టాడు. ఏకంగా నాలుగు సిక్సులు బాదాడు. దీంతో సందీప్ శర్మ వేసిన ఆ ఓవర్‌లో 27 రన్స్ వచ్చాయి. సమద్ 10 బంతుల్లో 30 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. మార్‌క్రమ్ (45 బంతుల్లో 66 రన్స్), ఆయుశ్ బదోనీ (34 బంతుల్లో 50 రన్స్) హాఫ్ సెంచరీలతో రాణించారు. రాజస్థాన్ బౌలర్లలో వానిందు హసరంగా 2 వికెట్లు తీశాడు. జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ, తుశార్ దేశ్‌పాండే ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఆ తర్వాత 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. ముఖ్యంగా ఈ మ్యాచ్‌తో ఐపీఎల్ అరంగేట్రం చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ.. తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. క్రీజులో ఉన్నంత సేపు భారీ షాట్లు ఆడాడు. 20 బంతుల్లో 34 రన్స్ చేసిన తర్వాత అతడు తొలి వికెట్ రూపంలో వెనుదిరిగాడు. మరో ఓపెనర్ యశస్వి జైశ్వాల్ దూకుడుగా బ్యాటింగ్ చేస్తూ.. జట్టును లక్ష్యం దిశగా నడిపించాడు. 52 బంతుల్లో 74 రన్స్ చేసిన అనంతరం జైశ్వాల్.. ఔట్ అయ్యాడు.

ఆ తర్వాత రాజస్థాన్ బ్యాటింగ్ గాడి తప్పింది. రియాన్ పరాగ్ 26 బంతుల్లో 39 రన్స్ చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. చివరి ఓవర్‌లో రాజస్థాన్ విజయానికి 9 రన్స్ అవసరం కాగా.. ఆవేశ్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి కట్టడి చేశాడు. షిమ్రాన్ హిట్‌మెయర్‌ను ఔట్ చేయడంతో పాటు కేవలం ఆరు రన్స్ మాత్రమే ఇచ్చాడు. దీంతో లక్నో 2 పరుగుల తేడాతో విజయం సాధించింది.



## ధోనీపై వెటకారంగా స్పందించిన అశ్విన్

2025 ఐపీఎల్ ప్రారంభం నుంచి చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ ధోనీ గురించి తెగ చర్చ నడుస్తోంది. ముఖ్యంగా సీఎస్కే మ్యాచ్ ఉంటే చాలు, ఇక కామెంటరీ ప్యానెల్?లో చర్చంతా మహీ గురించే ఉంటుంది. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. తాజాగా చెన్నై సీనియర్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ధోనీ విషయంపై కాస్త వెటకారంగా స్పందించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్?లో ప్రస్తుత ఐపీఎల్? గురించి మాట్లాడాడు. ఈ ప్యానెల్??లో అశ్విన్?తోపాటు మరో ఇద్దరు క్రికెట్ ఎక్స్?పర్ట్?లు కూడా ఉన్నారు. ఈ చర్చలో ఒక సమయంలో ధోనీ ప్రస్తావన వచ్చింది. 'అశ్విన్ నువ్వు తమిళనాడు ప్రీమియర్ లీగ్?లో నీ జట్టును అద్భుతంగా నడిపించావు. నువ్వు కెప్టెన్సీ వహించిన జట్టు %ఒచీూా% టైటిల్ నెగ్గింది. అందుకే జట్టుకు కెప్టెన్సీ చాలా ముఖ్యమని నేను నమ్ముతాను. అందుకే కెప్టెన్? అంటే సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్, తలా ధోనీలా ఉండాలి' అని ప్యానెల్?లోని ఓ వ్యక్తి అనగానే, అశ్విన్ వెంటనే కలుగజేసుకున్నాడు.'ష్, ష్' అంటూ ధోనీ గురించి, చెన్నై గురించి మాట్లాడొద్దని సైగలు చేశాడు. దానికి ప్యానలిస్ట్? కూడా స్పందించాడు. 'నువ్వు అలా అనకూడదు. ఇక్కడ నేను ఓ ప్రేక్షకుడిగా మాట్లాడతాను' అని అన్నాడు. ప్రస్తుతం ఇది కాంట్రవర్సీ అయ్యింది. అశ్విన్? ఇలా ప్రవర్తించడం ఏ మాత్రం కరెక్ట్ కాదంటూ ధోనీ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.అయితే ఇటీవల అశ్విన్ ఛానెల్?లో చెన్నై జట్టు గురించి ఓ చర్చ జరిగింది. దీనిపై క్రికెట్ ఎక్స్?పర్ట్? ఒకరు చెన్నై కోచ్ ఫ్లెమింగ్?ను ప్రశ్నించగా, తనకు 'అశ్విన్ యూట్యూబ్ ఛానెల్' గురించి తెలియదు అని రిప్లై ఇచ్చాడు. అసలు అశ్విన్?కు ఓ ఛానెల్ ఉందన్న విషయం తనకు తెలియదని, తాను అలాంటివి ఫాలో అవ్వనని అన్నాడు. దీంతో ఇకపై చెన్నై మ్యాచ్?ల గురించి తన ఛానెల్?లో చర్చించకూడదని అని అశ్విన్ నిర్ణయించుకున్నట్లు తేల్చి చెప్పాశాడు. ఈ కారణంగానే తాజా చర్చలో ధోనీ, చెన్నై ప్రస్తావన రాగానే అశ్విన్ 'వద్దు' అన్నట్లు సైగలు చేశాడు.

## అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్న పాటిదార్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. శుక్రవారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 18 బంతుల్లో 23 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఒక ఫోర్, ఒక సిక్సర్ ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ తో ఐపీఎల్లో అత్యంత వేగంగా వెయ్యి పరుగుల మార్కును దాటిన రెండో భారతీయ ప్లేయర్ గా రికార్డులకెక్కాడు. కేవలం 30వ ఇన్నింగ్స్ లోనే రజత్ పాటిదార్ ఈ ఘనత సాధించాడు. దీంతో సచిన్ టెండూల్కర్, రుతురాజ్ గైక్వాడ్ (31 ఇన్నింగ్స్) లను అధిగమించి వెయ్యి పరుగుల క్లబ్ లో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. అలాగే వెయ్యి పరుగులను 35 సగటు, 150కి పైగా స్ట్రైక్ రేట్ తో సాధించి, అత్యంత వేగంగా ఈ మార్కును చేరిన ఇండియన్ బ్యాటర్ గా నిలిచాడు. అందరికంటే మిన్నగా గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ కేవలం 25 ఇన్నింగ్స్ ల్లోనే వెయ్యి పరుగులను సాధించడం విశేషం. మరోవైపు తెలుగు కుర్రాడు ఠాకూర్ తిలక్ వర్మ 33 ఇన్నింగ్స్ లో ఈ మార్కును చేరుకుని ఈ జాబితాలో తన పేరు నమోదు చేసుకున్నాడు. అయితే పంజాబ్ తో మ్యాచ్ రజత్ కు పీడకలను మిగిల్చింది. ఐదు వికెట్లతో ఈ మ్యాచ్ లో ఆర్సీబీ పరాజయం పాలైంది. సొంతగడ్డపై వరుసగా మూడో ఓటమి కావడం గమనార్హం.పంజాబ్ పై ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని రజత్ పాటిదార్ వ్యాఖ్యానించాడు. పిచ్ ఎలాంటిదైనా కనీస ప్రదర్శన చేయాల్సిన అవసరముందని, ఆ విషయంలో తమ బ్యాటింగ్ యూనిట్ విఫలమైందని పేర్కొన్నాడు. పిచ్ ను చాలాసేపు కవర్లతో కప్పి ఉంచారని, అందుకే బౌలర్లకు అనుకూలించిందని, అయినప్పటికీ తమ బ్యాటర్లు మెరుగైన పార్ట్నర్ షిప్ లు నమోదు చేయలేదని పేర్కొన్నాడు. ఇక ఈ మ్యాచ్ లో తమ బౌలర్లు అద్భుతంగా రాణించారని, ఇదో సానుకూల అంశమని పేర్కొన్నాడు. ఇక తాజా ఫలితంలో ఈ టోర్నీలో నాలుగు విజయాలు, మూడు పరాజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఆర్సీబీ నిలిచింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్షంతో కుదించిన ఈ మ్యాచ్ లో నిర్ణీత 14 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 95 పరుగులు చేసింది. టిమ్ డేవిడ్ (50 నాటౌట్) సూపర్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అర్షదీప్ సింగ్, మార్కో యన్సెన్, యజ్వేంద్ర చాహల్, హర్ ప్రీత్ బ్రార్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను పంజాబ్ కింగ్స్ 12.1 ఓవర్లలో 5 వికెట్లకు 98 పరుగులు చేసి, పూర్తి చేసింది. నేహాల్ వధేరా (19 బంతుల్లో 33 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. జోష్ హేజిల్ వుడ్ కు మూడు వికెట్లు దక్కాయి. ఇక సొంతగడ్డపై ఆర్సీబీకి ఇది మూడో ఓటమి కావడం విశేషం. ఆ జట్టు సాధించిన నాలుగు విజయాలు పరాయి గడ్డపై సాధించినవే కావడం గమనార్హం. సొంతగడ్డపై ఇప్పటివరకు ఖాతా తెరవలేదు. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ రెండో స్థానానికి ఎగబాకింది. ఇక ఆర్సీబీ తన తర్వాతి మ్యాచ్ ను కూడా పంజాబ్ కింగ్స్ తోనే ముల్లన్ పూర్ లో ఈనెల 20న ఆడుతుంది.

## ప్లే ఆఫ్ రేసులో సన్ రైజర్స్ ఆశలు ఆవిరేనా..!



ఐపీఎల్ 18వ సీజన్ 2025లో సన్ రైజర్స్ తొలి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించి అంచనాలను అమాంతం పెంచింది. ఈ సీజన్లో ఆడిన తొలి మ్యాచ్ లోనే ఐపీఎల్ లో రెండో అత్యధిక స్కోరును నమోదు చేసింది. ఆ తర్వాతి మ్యాచుల్లో మాత్రం అదే జోరును కొనసాగించలేకపోయింది. ఇప్పటివరకు 7 మ్యాచులు ఆడిన, కేవలం 2 మ్యాచులు మాత్రమే గెలిచింది. పాయింట్ల పట్టికలోనూ చివరి రెండో స్థానంలో కొనసాగుతోంది. 10 కోట్లు పెట్టి షమీని కొనుగోలు చేసినా ఉపయోగం లేకుండా పోయింది. 11.75 కోట్లు పెట్టి కొనుగోలు చేసినా ఇషాంత్ కిషన్, తొలి మ్యాచ్ మినహాయిస్తే వరుసగా విఫలమవుతూ వస్తున్నాడు. గత సీజన్లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి, సన్ రైజర్స్ ఫైనల్ దాకా చేరుకుంది. కానీ ఈ సీజన్లో ప్లే ఆఫ్ దశకు చేరకుండానే సీజన్ నుంచి ఇంటిబాట పట్టే అవకాశాలు కనపడుతున్నాయి.సన్ రైజర్స్ టీమ్ లో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా..ఈ సీజన్లో ఆశించినంతగా రాణించలేకపోతున్నారు. బౌలింగ్ విషయానికి వస్తే ఈ సీజన్లో పూర్తిగా విఫలమయ్యారు. ఈసారి కప్పు సాధిస్తుందని ఆశించిన సన్ రైజర్స్ ఫ్యాన్స్ కి మాత్రం తీవ్ర నిరాశే మిగులుతోంది.

## 20 ఫోర్లు, 5 సిక్సర్లతో ఊహకందని ఊచకోత..

### ఇంగ్లాండ్ క్రికెటర్ జేమ్స్ విన్స్ పరుగుల వరద

పాకిస్తాన్ క్రికెట్ లీగ్‌లో ఇంగ్లాండ్ క్రికెటర్ జేమ్స్ విన్స్ పరుగుల వరద పారిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సరైన అవకాశాలు దక్కించుకోలేక పోయిన ఈ క్రికెటర్.. ఫ్రాంచైజీ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్నాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, అబుదాబీ, బంగ్లాదేశ్ టీ20 లీగ్‌లలో ఆడుతోన్న విన్స్.. పాకిస్తాన్ క్రికెట్ లీగ్‌లో కరాచీ కింగ్స్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ప్రస్తుతం పీఎస్ఎల్ టోర్నీ జరుగుతోంది. ఇందులో కరాచీ కింగ్స్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడగా.. అందులో ఒకదానిలో ఓడిపోయి.. రెండు మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఇక ఈ రెండు విజయాల్లోనూ జేమ్స్ విన్స్ కీలక పాత్ర పోషించాడు.ముల్తాన్ సుల్తాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో జేమ్స్ విన్స్ కిర్రాక్ సెంచరీ(101)తో అదరగొట్టగా.. క్వాట్టా గ్లాడియేటర్స్‌తో మ్యాచ్‌లో 70 పరుగులతో రాణించాడు. ఇక అత్యధిక రన్‌స్కోరర్‌లో రెండో స్థానంలో నిలిచాడు జేమ్స్ విన్స్.. మొత్తంగా 3 మ్యాచ్‌లలో 20 ఫోర్లు, 5 సిక్సర్లతో 171 పరుగులు చేశాడు.




# బ్యాటింగ్ విభాగం విఫలమైంది

**ఆర్‌సిబి కెప్టెన్ రజత్ పాటిదార్ తీవ్ర అసంతృప్తి**

ఆర్‌సిబి కెప్టెన్ రజత్ పాటిదార్ బ్యాటింగ్ విభాగం విఫలమైందని పేర్కొంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. బౌలింగ్ యూనిట్ అద్భుతంగా రాణించినా, బ్యాటర్లు తగిన స్థాయిలో స్పందించకపోవడం వల్ల ఓటమి తప్పలేదని అన్నాడు. బెంగళూరులో వరుసగా మూడో ఓటమిని చవిచూసిన ఆర్‌సిబి ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. అభిమానులు జట్టు పుంజుకోవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. మ్యాచ్ ప్రారంభంలో పిచ్ పరిస్థితులు సహజంగా ఆటకు అనుకూలంగా ఉండకపోయినా, బౌలింగ్ యూనిట్ అయితే తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించిందని అన్నారు. కానీ, బ్యాటింగ్ విభాగం తగిన స్థాయిలో సహకరించకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ప్రారంభంలో తక్కువ పరుగులకు వికెట్లు కోల్పోవడం, భాగస్వామ్యాల లోపం వల్ల స్కోరు వేగంగా పెరగలేదని చెప్పారు. పడిక్కల్ ను పక్కన పెట్టిన నిర్ణయం పిచ్ పరిస్థితులపై ఆధారపడి తీసుకున్నదని తెలిపారు. అయినప్పటికీ, వికెట్ అంతగా చెడూగా లేదని, అది కవర్లలో ఎక్కువసేపు ఉండడం వల్ల ప్రత్యర్థి బౌలర్లకు సహాయపడిందన్నారు. అయినా బౌలర్లు ఎలా బౌలింగ్ చేసినా, బ్యాటర్లు బాధ్యతగా ఆడాల్సిన అవసరం ఉందని పాటిదార్ పేర్కొన్నారు. "బౌలింగ్ యూనిట్ చాలా బాగా రాణించింది. అది పెద్ద సానుకూల అంశం. బ్యాటర్లు కూడా ఉద్దేశ్యంతో ఆడారు, కానీ కొన్ని తప్పులను మేం సరిదిద్దుకోవాల్సి ఉంది," అంటూ తన జట్టు లోపాలపై స్పందించారు. మ్యాచ్‌లో %=జదీ% టీమ్ 42 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి తీవ్రంగా ఒత్తిడిలో పడింది. టిమ్ డేవిడ్ అర్ధ సెంచరీతో (25 బంతుల్లో 50) కొంత మద్దతు ఇచ్చినా, మొత్తంగా జట్టు కేవలం 95 పరుగులు మాత్రమే చేయగలిగింది. బౌలింగ్ విభాగంలో జోష్ హేజిల్‌వుడ్ 3/14తో అద్భుతంగా రాణించినా, పంజాబ్ కింగ్స్ జట్టు 11 బంతులు మిగిలి ఉండగానే ఐదు వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది. బెంగళూరులో ఇది ఆర్‌సిబికి వరుసగా మూడో ఓటమిగా నమోదవడం, సొంత మైదానంలో పరాజయాల పరంపర కొనసాగడం అభిమానులను నిరాశపరిచింది. రెండు జట్లు మళ్లీ ఏప్రిల్ 20న ముల్లన్‌పూర్‌లో తలపడనున్న నేపథ్యంలో, %=జదీ% తమ తప్పులను సరిదిద్దుకొని పుంజుకోవాలన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ ఓటమితో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై విమర్శలు తీవ్రమవుతున్నాయి. ప్లే ఆఫ్స్ అవకాశాలు కాస్త క్లిష్టంగా మారుతున్న వేళ, జట్టు కీలక ఆటగాళ్లు బాధ్యతతో ఆడాల్సిన అవసరం మరింత పెరిగింది. కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వం, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్ల స్పెషల్ ఇన్నింగ్స్‌లు మాత్రమే కాకుండా మిగిలిన బ్యాటర్ల సమిష్టి ప్రదర్శన కూడా కీలకం కానుంది. బౌలింగ్ విభాగం మంచి ప్రదర్శన ఇస్తున్న నేపథ్యంలో, జట్టు విజయాలు సాధించాలంటే బ్యాటింగ్ విభాగం ఆధారంగా నిలవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. అభిమానులు తమ జట్టు తిరిగి గెలిచే దారిలోకి వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.

## అశుతోష్ శర్మతో వాగ్వాదానికి దిగిన ఇషాంత్ శర్మ

ఐపీఎల్ 2025లో 35వ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుక న్నాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న పేసర్ ఇషాంత్ శర్మ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇషాంత్ తన 3 ఓవర్ల స్పెల్ లో 19 పరుగులిచ్చి డోనోవన్ ఫెరీరా వికెట్ తీసుకున్నాడు. అయితే ఈ మ్యాచ్ సమయంలో ఇషాంత్ శర్మ ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు అశుతోష్ శర్మతో వాగ్వాదానికి దిగాడు.నిజానికి ఇదంతా ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ లో 19వ ఓవర్ సమయంలో జరిగింది. ఈ ఓవర్‌ను గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మ బౌలింగ్ చేశాడు. అశుతోష్ శర్మ తన ఓవర్ చివరి బంతికి స్ట్రైక్‌లో ఉన్నాడు. ఇషాంత్ అశుతోష్ కు షార్ట్ బాల్ వేశాడు. ఈ బంతి అశుతోష్ భుజానికి తగిలి వికెట్ కీపర్ వద్దకు వెళ్లింది. అయితే ఇషాంత్, గుజరాత్ జట్టు క్యాచ్ ఔట్ కోసం అప్పీల్ చేశారు. కానీ అంపైర్ ఔట్ ఇవ్వలేదు. బంతి తగిలిన తర్వాత అశుతోష్ పరుగు తీశాడు. అంపైర్ లెగ్ బైగా ఒక పరుగు ఇచ్చాడు.అశుతోష్ శర్మ బౌలింగ్ ఎండ్ కు చేరుకున్నప్పుడు అతనికి, ఇషాంత్ శర్మకు మధ్య చిన్న వాదన జరిగింది. ఇద్దరూ ఒకరితో ఒకరు ఏదో మాట్లాడుకుంటూ కనిపించారు. అయితే వారిద్దరూ ఏమి మాట్లాడుకున్నారో తెలియదు. కానీ ఇషాంత్‌కు అశుతోష్‌పై ఏదో కోపం వచ్చినట్లు అనిపించింది. 19వ ఓవర్లో ఇషాంత్ శర్మ కేవలం 6 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఆ ఓవర్ వేసిన తర్వాత ఇషాంత్ శర్మ మైదానం నుంచి బయటకు వెళ్లిపోయాడు.మ్యాచ్ గురించి చెప్పాలంటే, టాస్ ఓడిన తర్వాత మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 8 వికెట్లకు 203 పరుగులు చేసింది. గుజరాత్ కు ఢిల్లీ 204 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.



# ఓటిటిలోకి రానున్న మ్యాడ్‌స్క్వేర్



ఇటీవల విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మూవీ 'మ్యాడ్ స్క్వేర్' ఎలాంటి విజయం అందుకుందో చెప్పక్కర్లేదు. ఉగాది కానుకగా మార్చి 28న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ రిలీజైన ఈ మూవీ కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్ అంశాలతో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్..లు హీరోలుగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు వసూలు చేసింది. 'మ్యాడ్' మూవీకి కొనసాగింపుగా రూపొందడంతో 'మ్యాడ్ స్క్వేర్' మూవీ పై మొదటి నుండి తెలుగు ప్రేక్షకుల మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఆ అంచనాలకు తగినట్లుగా ముగ్గురు హీరోలు తమ టాలెంట్ తో మంచి టాక్ తెచ్చుకున్నారు. ముఖ్యంగా లడ్డు యాక్టింగ్, కామెడీ టైమింగ్ బాగా ఆకట్టుకుంది. ఎన్టీఆర్ సక్సెస్ మీట్‌కి రావడం కూడా ఈ మూవీకి కొంత హెల్ప్ అయింది. ఇక ఈ చిత్రం థియేటర్స్‌లో రన్‌ని దాదాపు కంప్లీట్ చేసుకోవచ్చింది. దీంతో తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నది. ఈ చిత్రం ఈ ఏప్రిల్ 25 నుంచి అలరించేందుకు వచ్చేస్తుంది అని తెలుస్తుంది. అయితే పాన్ ఇండియా భాషల్లో కాకుండా కేవలం తెలుగులోనే ఈ చిత్రం రానున్నట్టు టాక్.

# ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు

## అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం

సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా -ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఎవరి మనోభావాలూ కించపరిచే ఉద్దేశం మాకు లేదని వివరణ ఇచ్చింది.



# రెడ్ చెర్రీలా ఊరిస్తున్న మీనాక్షి చౌదరి..

మీనాక్షి చౌదరి లేటెస్ట్ ఫోటోలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటారు. రెడ్ కలర్ డ్రెస్‌లో స్టైలీష్ లుక్‌లో ఆమె తాజాగా జరిపిన ఫోటోషూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలు యువతను పిచ్చెక్కిస్తున్నాయి.



# శ్రీవారిని దర్శించుకున్న సమంత

## శుభం చిత్రబృందంతో కలిసి రాక

స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణం లో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు- చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించు కున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పా ట్లు- చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు.



# పెళ్లి ఎప్పుడో చెప్పలేను

నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు. థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం - కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముం దుకురానున్నట్లు- చెప్పారు. ఇందులో పాల్గొన్న త్రిష.. థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమ ల్ హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం అని తెలిపారు.

# సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

- మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి
- ఎందరో జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి
- సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి

సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ విరీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ విరీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం ఎన్నో ఆశలు పెట్టుకుని సినిమాల్లోకి వస్తున్నారని అన్నారు. సినిమా నచ్చకుంటే చూడొద్దన్నారు. ఎవరైతే మిమ్మల్ని గెలుకుతారో వీరీ మైండ్ వాష్ చేస్తారో అలాంటి వాళ్లు.. వాళ్ల దగ్గరకు వెళ్లి చెంచాగిరి చేసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. సినిమాను నాశనం చేద్దామనుకునే వాళ్లను అసలు క్షమించొద్దని మండిపడ్డారు.



అందరి సినిమాలు ఆడాలని కోరుకున్నారు. విజయశాంతి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో కీలక పాత్ర పోషించారు.ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో రిలీజ్ అయ్యింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463